**ప్రధాన మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన US జాతీయ భద్రత సలహాదారు**

**Lt. Ge. . H.R. మ్యాక్మాస్టర్**

ఏప్రిల్ 18, 2017

US జాతీయ భద్రత సలహాదారు Lt. Gen. H.R. మ్యాక్మాస్టర్ ఈ రోజు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోది ని మర్యాదపూర్వకంగా కలిసారు.

Lt. Gen. H.R. మ్యాక్మాస్టర్ రాష్ట్రపతి డొనాల్డ్ ట్రంప్ గారి శుభాకాంక్షలను ప్రధాన మంత్రికి తెలియచేసారు. ఇరు పక్షాలు తమ వ్యూహాత్మక బంధానికి ఇస్తున్న ప్రాముఖ్యతను మరియు భారత్-US బంధాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లాలన్న అంశాలను తిరిగి నిర్ధారించిన రాష్ట్రపతి ట్రంప్ తో తమ సానుకూల టెలిఫోన్ సంభాషణలను ప్రధాన మంత్రి గుర్తు చేసుకున్నారు.

Lt. Gen. H.R. మ్యాక్మాస్టర్ దూర పొరుగు ప్రాంతములోని, అఫ్ఘానిస్తాన్, పశ్చిమ ఆసియా మరియు DPRK లతో సహ, భద్రత పరిస్థితులపై తన దృష్టికోణాన్ని ప్రధాన మంత్రి తో పంచుకున్నారు. వారి సంభాషణలో, తీవ్రవాదం సవాలును సముచితంగా ఎదుర్కోవటంలో మరియు ప్రాంతీయ శాంతిని, భద్రతను మరియు స్థిరతను పెంచటంలో రెండు దేశాలు కలిసి ఎలా పనిచేయాలన్న విషయంపై అభిప్రాయాలు పంచుకున్నారు.

న్యూ ఢిల్లీ

ఏప్రిల్ 18, 2017